www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 2 డిసెంబర్ 2023
5
కాకినాడ



ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ఉపసంహరించాలి

ప్రజాశక్తి-కాకినాడ

రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన న్యూ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను తక్షణం ఉపసంహరించుకోవాలని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. శుక్రవారం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మేడపాటి ధర్మారెడ్డి, గుడిమెళ్ల శ్రీహన్నుమారాచార్యులు, నాయకులు పి.రామచంద్రరాజు, కె.నాగజ్యోతి పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ యాక్ట్ వల్ల ప్రజలకు ఎటువంటి ఉపయోగం ఉండదన్నారు. సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా తీసుకొచ్చిన ఈ చట్టంలో స్థానిక సివిల్ కోర్టులకు వివాదం పరిధి లేకుండా చేశారన్నారు. కేవలం టైటిలింగ్ అధికారులకే అధికారం కట్టబెట్టారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో పనిచేసే ల్యాండ్ టైటిలింగ్ అధికారులపై రాజకీయ జోక్యం ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు.

గిరిజనం సమస్యలు పట్టవా..?

- సబ్ ప్లాన్ గ్రామాలపై ప్రభుత్వ నిర్లక్ష్యం
- కనీస సౌకర్యాలు కల్పన మృగ్యం
- అభివృద్ధికి దూరంగా వేలాది మంది
- ఐటిడిఎలో విలీనం కోసం ఎదురుచూపు

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

నాన్ షెడ్యూల్డ్ గిరిజన గ్రామాలను షెడ్యూల్డ్ ప్రాంతాలుగా గుర్తించాలని అనేకేళ్లుగా గిరిజనులు డిమాండ్ చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. వివిధ రూపాల్లో, అనేకసార్లు ఆందోళనలు చేసినా కనీసం స్పందించడం లేదు. అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నా, కనీస సౌకర్యాలు కరువై ప్రజలు అష్టకష్టాలు పడుతున్నా పాలకులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు. కొందరు అక్రమార్కులు హక్కులను హరిస్తూ భూములను ఆక్రమించుకుంటున్నా అధికారులు చూసీచూడనట్టు వదిలేస్తున్నారు. ఇలా అనేక సమస్యల నడుమ జీవన పోరాటం చేస్తున్న గిరిజనుల గోడు ఎవరు పట్టించుకుంటారో, వారి సమస్యలు ఎప్పటికి పరిశారమవుతాయో నేటికీ స్పష్టత లేదు.

అభివద్ధికి దూరంగా 56 సబ్ ప్లాన్ గ్రామాలు

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం పరిధిలోని శంఖవరం మండలంలో 16 గ్రామాలు, రౌతులపూడి మండలంలో 20, ప్రత్తిపాడు మండలంలో 20 గ్రామాలు ఉన్నాయి. వీటిల్లో దాదాపు 35 వేల మంది జనాభా నివశిస్తున్నారు. ఈ గ్రామాలను ఐటిడిఎలో విలీనం చేసి అభివృద్ధి చేయాలని అనేకేళ్లుగా గిరిజనులు డిమాండ్ చేస్తునే ఉన్నారు. పెదమల్లాపురం కేంద్రంగా మండలాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. స్వాతంత్ర్య వచ్చి 76 ఏళ్లు గడుస్తున్నా అభివృద్ధి, మౌలిక సదుపాయాలకు నోచుకొని గిరిజనులు తీవ్రస్థాయిలో ఇబ్బందులకు గురవుతున్నారు. నాన్ షెడ్యూల్‌లో ఉన్న వీరంతా అనేకేళ్లుగా హక్కులను కోల్పోతున్నారు. సంక్షేమ కార్యక్రమాలు కూడా ఈ గ్రామాల్లో అమలు కావడం లేదు. మౌలిక సదుపాయాలకు ఒక్క రూపాయి కూడా ప్రభుత్వం నిధులను కేటాయించడం లేదు. పలు ప్రాంతాల్లో నేటికీ విద్యుత్ సౌకర్యం లేదు. ఉన్నా... పలు గ్రామాల్లో ఓల్టేజీ సమస్య ఎక్కువగా ఉంటోంది. బస్సులు మాటే మరిచారు. ప్రైవేటు వాహనాలు కూడా తిరగని దుస్థితి నెలకొంది. సొంత వాహనాలు ఉంటేనే ప్రయాణాలు చేసే పరిస్థితి ఉంది. అత్యవసరమైతే కాలినడకన బయల్దేరి వెళాలి. ఆరోగ్య సమస్యలు వస్తే రూ.వేలల్లో ఖర్చు చేసి ప్రైవేటు వాహనాల్లో తీసుకుని వెళ్ళాలి. ఎమర్జెన్సీ సమయాల్లో అనేకమంది ప్రాణాలను కోల్పోవాల్సి వస్తుంది.



రౌతులపూడి మండలం దబ్బాడి గ్రామం



దీనంగా జీవనం సాగిస్తున్న గిరిజనులు

అక్రమార్కుల చేతుల్లో భూములు

అమాయక గిరిజనులు సాగు చేసుకుంటున్న భూములపై వారికే హక్కులు ఉండడం లేదు. ఇదే అదునుగా భావిస్తున్న కొందరు అక్రమార్కులు రాజకీయ నాయకుల అండదండలతో రెచ్చిపోతున్నారు. అధికారులను మభ్యపెట్టి భూములను అనుభవిస్తున్నారు. అక్రమ మైనింగ్‌కు పాల్పడుతున్నారు. ఆక్రమణలు చేస్తూ దోచుకుంటున్నారు. అక్రమంగా అమ్మకాలు సాగిస్తూ సొమ్ములు చేసుకుంటున్నారు. రౌతులపూడి మండలం రాఘవపట్నంలో పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన ఓ వ్యక్తి సుమారు 80 ఎకరాల భూములు కొనుగోలు చేసి అక్కడే బోర్డును ఏర్పాటు చేసి దర్జాగా అనుభవిస్తున్నారనే ఆరోపణలు గతంలో వచ్చాయి. బవురువాక అనే చిన్న గ్రామంలో మరో 100 ఎకరాలను అక్రమంగా కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. ఇలా భూముల విషయంలో అనేక అక్రమాలు జరుగుతున్నాయని స్థానికులు విమర్శిస్తున్నారు.

ఐటిడిఎలో విలీనం చేయాలి



సబ్ ప్లాన్ గ్రామాలను ఐటిడిఎలో విలీనం చేయాలని 1956 నుంచి పోరాటాలు జరుగుతున్నాయి. సిపిఎం వారికి ఎప్పుడూ అండగా నిలుస్తూ వస్తోంది. అనేక ప్రభుత్వాలు మారినా గిరిజనుల సమస్యలను కనీసంగా పట్టించుకోకపోవడం శోచనీయం. ఇప్పటికైనా పాలకులు స్పందించి పెదమల్లాపురం కేంద్రంగా మండలం ఏర్పాటు చేయాలి. గిరిజన గ్రామాలను అన్ని విధాలా అభివృద్ధి చేయాలి.

- ఎం.రాజశేఖర్, సిపిఎం కాకినాడ జిల్లా కన్వీనర్.

2, 3న ఓటు నమోదు శిబిరాలు

ప్రజాశక్తి-కాకినాడ

ఈ నెల 2, 3 తేదీల్లో ప్రత్యేక ఓటు నమోదు శిబిరాలను ఏర్పాటు చేసినట్టు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా తెలిపారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా శుక్రవారం అమరావతి నుంచి నిర్వహిరచిన వీడియో కాన్ఫరెన్స్‌కు కలెక్టర్ కృతికా శుక్లా ఇఆర్‌ఒలతో కలిసి హాజరయ్యారు. కాకినాడ జిల్లాలో ఎస్-ఎస్ఆర్-2024కి సంబంధించి వివిధ అంశాలను జిల్లా కలెక్టర్ సిఇఒకు వివరించారు. మార్పులు చేర్పులు తొలగింపు అభ్యంతరాలకి సంబంధించి ఫారం-6, 7, 8 పరిష్కారాలు, ముసాయిదాపై రాజకీయ పార్టీల ప్రతినిధుల నుంచి అందిన దరఖాస్తులకు పరిష్కారం, మీడియా కథనాలు, ఎపిక్ కార్డులు ముద్రణ, పంపిణీ, 18-19 సంవత్సరాల మధ్య ఉన్న ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్, నోడల్, సెక్టోరల్ అధికారులు నియామకం, ఫోటో, డెమోగ్రాఫికల్ సిమిలర్ ఎంట్రీలు, పది అంతకంటే ఎక్కువ ఒకే డోర్ నెంబర్ ఉన్నవి వంటి అంశాలపై పురోగతిని కలెక్టర్ సిఇఒకు వివరించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించే లక్ష్యంతో ఈ నెల 2, 3 తేదీల్లో రెండు రోజుల పాటు ప్రత్యేక ఓటు నమోదు శిబిరాలను ఏర్పాటు చేసినట్టు చెప్పారు. వీటిని జిల్లాలో అన్ని పోలింగ్ కేంద్రాల్లోనూ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. జిల్లాలో ఇప్పటి వరకూ నమోదైన ఫారం 6, 7, 8 దరఖాస్తుల పరిశీలన, పరిష్కారాలను గడువులోపు పూర్తి చేస్తామనప్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్‌ఒ కె.శ్రీధరరెడ్డి, ఎన్నికల విభాగం డిటి ఎం.జగన్నాథం, సిబ్బంది పాల్గొన్నారు.



అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ కృతికా శుక్లా

11, 12న కలెక్టరేట్ వద్ద ఆశాల ధర్నా

ప్రజాశక్తి-కాకినాడ

ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని కోరుతూ డిసెంబర్ 11, 12 తేదీల్లో కలెక్టరేట్ దగ్గర 36 గంటల ధర్నా నిర్వహించనున్నట్టు ఆశ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) గౌరవాధ్యక్షురాలు జి.బేబీరాణి తెలిపారు. స్థానిక సిఐటియు ఆఫీసులో నర్ల ఈశ్వరి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన సమావేశంలో బేబీరాణి మాట్లాడారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆశా వర్కర్లపై పని భారాన్ని పెంచిందని, రూ.పది వేల వేతనంతో 24 గంటలూ చాకిరీ చేయిస్తున్నారని చెప్పారు. వేతనం ఇస్తున్నామనే సాకుతో సంక్షేమ పథకాలన్నీ రద్దు చేసి ఆశ వర్కర్లను దారుణంగా మోసం చేసిందన్నారు. వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు, ప్రభుత్వ సెలవులు, మెడికల్ లీవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమళ్ల పద్మ మాట్లాడుతూ ఆశా వర్కర్లపై తీవ్రమైన పని ఒత్తిడి పెంచి మానసిక ఆందోళనకు గురి చేస్తున్నారని చెప్పారు. వర్కర్స్‌కు రూ.10 లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.ఐదు లక్షలు ఇవ్వాలని, వేతనంలో సగం పెన్షన్‌గా ఇవ్వాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాయుడు నాగలక్ష్మి, మొగలి బేబీ, జి.మంగారత్నం, వి.ఉమావతి, సత్యవతి, ఉమాదేవి, గ్రేస్ పాల్గొన్నారు.



ధర్నా పోస్టర్ ఆవిష్కరిస్తున్న యూనియన్ నాయకులు

5 నాటికి నారుమళ్లు పూర్తి చేయాలి

ప్రజాశక్తి-పిఠాపురం

డిసెంబర్ ఐదో తేదీ నాటికి నారుమళ్ల పూర్తి చేయాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎన్.విజయకుమార్ తెలిపారు. మండలంలోని మంగితుర్తిలో శుక్రవారం రబీ సాగు సమాయత్తం సాగునీటి వినియోగంపై రైతులకు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏలేరు, పిబిసి కెనాల్ ఆయికట్టు పరిధిలో సాగు నీటి లభ్యత తక్కువగా ఉన్నందున రైతులందరూ నీటిని పొదుపుగా వాడుకోవాలన్నారు. డిసెంబర్ 5కి నారుమళ్లు, డిసెంబర్ 10 నాటికి వెదజల్లు పద్ధతులో పూర్తి చేసి డిసెంబర్ నెలాఖరుకు వంద శాతం వరినాట్లు పూర్తి చేస్తే నీటి ఎద్దడి సమస్య ఉండదని తెలిపారు. 120 రోజుల్లో కోతకు వచ్చే ఎంటియు 1121, 1153, 1156 రకాలను సాగు చేసుకోవాలని సూచించారు. గ్రామ శివారున మొరక భూముల్లో వరికి బదులుగా అపరాలు సాగు చేసుకోవాలని, డిసెంబర్ 15 లోపు అపరాల విత్తుకునే రైతులకు మాత్రమే పంట వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ పి.స్వాతి, ఎఒ అచ్యుతరావు, విఎఎలు, సర్పంచ్ పాల్గొన్నారు.

గాడిమొగ రిలయన్స్‌కు అవార్డు

ప్రజాశక్తి - తాళ్లరేవు

హెచ్ఐవి నియంత్రణకు గాడిమొగ రిలయన్స్ ఇండస్ట్రీస్ చేస్తున్న సేవలకు ప్రత్యేక అవార్డు వచ్చిందని రిలయన్స్ ఇండస్ట్రీస్ ప్రతినిధి పి.సుబ్రహ్మణ్యం తెలిపారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ తమ సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా విద్య, ఆరోగ్యం విభాగాల్లో పదేళ్లుగా హెచ్ఐవి నిర్మూలనకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖకు అందిస్తున్న సహకారానికి ఈ అవార్డు అందుకున్నట్టు ఆయన తెలిపారు. అమలాపురం ఏరియా ఆసుపత్రి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖకు రిలయన్స్ ఇండస్ట్రీస్ పలు సహకారాలు అందించిందని అన్నారు.

యువత భవిష్యత్తుపై దెబ్బ కొట్టిన జగన్

పాదయాత్రలో నారా లోకేశ్

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి, కాకినాడ

జగన్ యువత భవిష్యత్తుపై దెబ్బ కొట్టాడనిటిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. తాళ్లరేవు మండలం చొల్లంగిపేట క్యాంప్ సైట్ నుంచి శుక్రవారం ప్రారంభమైన యువగళం పాదయాత్ర కాకినాడ రూరల్, సిటీ నియోజకవర్గాల్లో శుక్రవారం సాగింది. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ యువత ఎప్పుడూ పేదరికంలో ఉండాలని జగన్ కోరుకుంటున్నాడని, జాబ్ క్యాలెండర్ ఇవ్వలేదని, 2.30 లక్షల ఉద్యోగాలు ఇవ్వలేదని, ఏటా ఇస్తామన్న 6,500 పోలీసు ఉద్యోగాలు ఇవ్వలేదని, గ్రూప్-2 డిఎస్‌సి లేదని, ఉన్న అంబేద్కర్ స్టడీ సర్కిల్స్, బిసి స్టడీ సర్కిల్స్ మూసేశాడని, జిఒ 77 తీసుకొచ్చి ఉన్నత విద్య చదువుతున్న వారికి ఫీజు రీయింబర్స్మెంట్ పథకం రద్దు చేసాడని విమర్శించారు. కాకినాడ బాలయోగి విగ్రహం వద్ద మత్స్యకారులు లోకేష్‌ను కలిసి ఇచ్చారు. వారితో మాట్లాడుతూ ఇక్కడ అత్యధిక జనాభా కలిగిన మత్స్యకారుల సంక్షేమాన్ని జగన్ ప్రభుత్వం గాలికొదిలేసిందన్నారు. కుర్చీలేని కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఎటువంటి నిధులు కేటాయించకుండా దగా చేసిందన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక రవాణా అధికారులు గ్రీన్ ట్యాక్స్, రోడ్ ట్యాక్స్, ఇన్సూరెన్స్ రూపాల్లో వాహనాలను దోచేస్తున్నారని తనను కలవడానికి వచ్చిన లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులతో అన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చాక వైసిపి ప్రభుత్వంలో పెంచిన పన్నులను సమీక్షించి లారీ ఓనర్లకు ఉపశమనం కలిగిస్తామన్నారు. గతంలో రూ.3వేలు ఉండే ట్యాక్స్ ను రూ.3,600కు పెంచి, గ్రీన్ ట్యాక్స్ రూ.6 వేలకు పెంచారని విమర్శించారు. రోడ్లన్నీ గుంతలమయంగా మారినా నాలుగున్నరేళ్లుగా తట్టెడు మట్టికూడా పోయడం లేదన్నారు. కామాక్షిదేవి గుడివద్ద అగ్రిగోల్డ్ కస్టమర్స్, ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు లోకేష్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. సాయంతం కాకినాడ రూరల్ సర్పవరం జంక్షన్‌లో జరిగిన బహిరంగ సభలో లోకేష్ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. వైసిపి పాలనలో ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలను ఏకరువు పెట్టారు. వైసీపీ నేతలు చేస్తున్న దోపిడీలను ఎండగట్టారు. అక్రమాలపై విమర్శలు గుప్పించారు. కాకినాడ సిటీ, రూరల్ ఎంఎల్‌ఎలపై తీవ్ర విమర్శలు చేశారు. రూరల్ నియోజకవర్గాన్ని అభివద్ధి చేస్తారని కన్నబాబుని ప్రజలు గెలిపించగా అభివద్ధి శూన్యమన్నారు అవినీతిలో జగన్‌ను మించిపోయేసరికి కన్నబాబు మంత్రి పదవి పోయిందన్నారు. కాంట్రాక్టులన్నీ కన్న తండ్రి, తమ్ముడే చేస్తున్నారన్నారు. ఏ పని జరగాలన్నా తండ్రికో, తమ్ముడుకో కప్పం కట్టాల్సిందేనని ఆరోపించారు. సెంటు స్థలాల పేరుతో భారీ అవినీతికి పాల్పడ్డారన్నారు. ఎంఎల్‌ఎ తమ్ముడు వేధింపులు తట్టుకోలేక ఈ మధ్యే డాక్టర్ కిరణ్ ఆత్మహత్య చేసుకున్నాడని గుర్తు చేశారు. కాకినాడ సిటీలో అభివద్ధి లేదని, ఎంఎల్‌ఎ చంద్రశేఖర్ రెడ్డి కుటుంబం మాత్రం బాగా అభివృద్ధి చెందిందన్నారు. సిటీని డ్రగ్స్, అవినీతి, భూకబ్జాలు, సెటిల్మెంట్స్, మద్యం అక్రమ రవాణా, పేకాట క్లబ్స్‌కు అడ్డాగా మార్చేశాడని ధ్వజమెత్తారు. స్మార్ట్ సిటీ నిధులు కాజేశాడన్నారు. పెన్షనర్స్ పారడైజ్‌ను గంజాయి పారడైజ్‌గా మార్చారన్నారు. ఇళ్ల స్థలాల పేరుతో మడ అడవులు ధ్వంసం చేశాడన్నారు.



సర్పవరం సభలో మాట్లాడుతున్న లోకేష్

అంగన్‌వాడీ భవనాల రిపేర్లకు నిధులు

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని 89 అంగన్‌వాడీ భవనాల రిపేర్లకు ఒక్కొక్క దానికీ రూ.3 నుంచి రూ.5 లక్షలు మంజూరయ్యాయని పీడీ కె.ప్రవీణ తెలిపారు. స్థానిక ఎన్ఆర్ఇజిఎస్ మీటింగ్ హాలులో ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఒ జి.ఉష అధ్యక్షతన నిర్వహించిన నాడు-నేడు అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. కమిటీ సభ్యులందరూ వేగవంతంగా ఈ పనులు పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. సిడిపిఒ ఉష మాట్లాడుతూ ప్రతి నెలలా 1, 3వ శుక్రవారాల్లో అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే సరుకుల పంపిణీ డిసెంబర్ 2, 4 శుక్రవారాల్లో పంపిణీ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు టివి.రమణమ్మ, ఎన్.ఉమాదేవి, కె.నిర్మలాదేవి, ఎ.చంద్రకళ, జి.వీరలక్ష్మి, యుడిసి మూర్తి, సిబ్బంది నాగేంద్ర, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం తూకాల్లో తేడాతో రైతుల కష్టాలు

ప్రజాశక్తి - కాజులూరు

రైతు భరోసా కేంద్రాల్లో ధాన్యం తూకానికి, మిల్లు దగ్గర తూకానికి వస్తున్న తేడాలతో రైతులు అవస్థలు పడుతున్నారని ఎపి కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లు రాజబాబు అన్నారు. శీలలంక, శీల, మంజేరు, కాజులూరు, చేదువాడ, మామిడాడ గ్రామాల్లో ధాన్యం తూకం వేస్తున్న రైతులతో మాట్లాడి ఆయన శుక్రవారం వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొంతమంది భూ యజమానులు కౌలు కార్డులకు అంగీకరించని కారణంగా ధాన్యం దొడ్డిదారిన తక్కువ ధరకు అమ్ముకోవాల్సి వస్తుందని తెలిపారు. ఆర్‌బికెలో వేసిన తూకానికి మిల్లుల వద్ద తేడా చూపించి మిల్లు యజమానులు రైతులను దోపిడీ చేస్తున్నారని చెప్పారు. అధికారులు వెంటనే స్పందించి రైతులకు న్యాయం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మేడిశెట్టి రాంబాబు, మేడిశెట్టి వెంకటరమణ, కాదా చిట్టిబాబు పాల్గొన్నారు.

ఐక్యతతో కార్మికుల సమస్యల పరిష్కారం

ప్రజాశక్తి - పెద్దాపురం

ఐక్య పోరాటాలతోనే కార్మికుల సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు అన్నారు. పాండవ గిరి పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన వనసమారాధనలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించేలా అన్ని విభాగాల కార్మికులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. చేనేత సొసైటీ అధ్యక్షుడు ముప్పన వీర్రాజు, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ముప్పన శ్యామలాంబ, పెదిరెడ్డి నరేష్, లక్ష్మణ్ దివాకర్, ప్రశాంత్, చింతల సత్యనారాయణ, గడిగట్ల సత్తిబాబు, మాగాపు నాగు, సిరపరపు శ్రీనివాస్, నీలం శ్రీను, కంపర్ వీరబాబు, చందు, కరణం అప్పారావు, వడ్డి సత్యనారాయణ పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న ఎంఎల్‌సి ఐవి

ప్రో కబడ్డీ రిఫరీగా మురళి ఎంపిక

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్


ఈ నెల 2వ తేదీ నుంచి దేశవ్యాప్తంగా జరుగుతున్న ప్రో కబడ్డీ రిఫరీగా సామర్లకోటకు చెందిన బోగిళ్ల మురళి వరుసగా 8వసారి ఎంపికయ్యారు. ఈ మేరకు ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం ప్రో కబడ్డీ సీజన్ 10 ఈ నెల 2న ప్రారంభమవుతుందన్నారు. అహ్మదాబాద్, బెంగుళూర్, పూనే, జైపూర్, చెన్నై, హైదరాబాద్, పాట్నా, కలకత్తా, ఢిల్లీ, నోయిడా, పంచకులలో ఈ పోటీలు జరుగుతున్నట్టు చెప్పారు. ఆయనను కబడ్డీ కోచ్ పోతుల సాయి ప్రసాద్, కబడ్డీ అసోసియేషన్ నాయకులు కొండపల్లి శ్రీనివాస్, తాళ్లూరి వైకుంఠం, నిమ్మకాయల కిరణ్, ఉండవిల్లి ప్రసాద్ అభినందించారు.

3వ రోజుకు దొరబాబు పాదయాత్ర

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సిఎం జగన్ మళ్లీ విజయం సాధించాలని కోరుతూ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు చేపడుతున్న తొలి తిరుపతి పాదయాత్ర మూడోరోజు శుక్రవారం కొనసాగింది. వారం రోజులు పాటు చేపట్టే పాదయాత్ర ద్వారా తొలి తిరుపతిగా ప్రసిద్ధికెక్కిన పెద్దాపురం మండలంలోని తిరుపతి గ్రామంలో శృంగార వల్లభ స్వామిని దర్శించుకుని మొక్కు తీర్చుకున్నారు. ఈ పాదయాత్రలో పార్టీ రాష్ట్ర నాయకులు ఆవాల లక్ష్మీ నారాయణ, మున్సిపల్ వైస్ చైర్మన్ ఊబా జాన్ మోజెస్, వైసిపి మండల అధ్యక్షుడు నవర బాబ్జి, కౌన్సిలర్ నేతల హరిబాబు, నాయకులు దూది రాజు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



ఎయిడ్స్ నియంత్రణకు సమిష్టి కృషి

హెచ్ఐవి, ఎయిడ్స్ నియంత్రణకు సమిష్టిగా కృషి చేయాలని పలువురు పిలుపు ఇచ్చారు. శుక్రవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లావ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

కాకినాడ కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా, ఎస్‌పి ఎస్.సతీష్ కుమార్, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, ఎంఎల్‌సి కర్రి పద్మశ్రీ, జెఎన్‌టియుకె విసి డాక్టర్ ప్రసాద్ రాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఎయిడ్స్ బాధిత చిన్నారుల్లో ఆత్మవిశ్వాసం నింపేందుకు కమ్యూనిటీ లంచ్ ఏర్పాటు చేశారు. డిఎం హెచ్‌ఒ డాక్టర్ జె.నరసింహ నాయక్, డిసిహెచ్ఎస్ డాక్టర్ స్వప్న, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ లావణ్య కుమారి, జిల్లా ఎయిడ్స్, లెప్రసీ అధికారి డాక్టర్ ఆర్.రమేష్, మేనేజర్ జి.ఆదిలింగం పాల్గొన్నారు. **సామర్లకోట రూరల్** తోటకూర సాయి రామకృష్ణ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. **శంఖవరం** రిఫరల్‌లో ఛైర్మన్ ఎన్.ష్లస్సర్ బాబు ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. **గండేపల్లి** ఆదిత్య డిగ్రీ, పిజి కాలేజీ ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో రామేశ్వరంపేటలో ర్యాలీ నిర్వహించారు. ప్రిన్సిపల్ విలాస్ అనిల్ చవాన్, వైస్ ప్రిన్సిపల్ పివి.నాగేశ్వరావు, బి.కె.విద్యాసాగర్, బివిఎస్ఎస్.ఉదయనాథ్ పాల్గొన్నారు. **పెద్దాపురం** ఆర్‌డిఒ కార్యాలయం నుంచి మున్సిపల్ కార్యాలయం వరకూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఎంఎల్‌ఎ ఇళ్ల వెంకటేశ్వరరావు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ శేఖర్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ అనూష, డివియల్ అప్పలకొండ, వైజ్ ప్రాజెక్టు మేనేజర్ డి.రాజు, డైరెక్టర్ జయ పాల్గొన్నారు.



కాకినాడలో కమ్యూనిటీ లంచ్‌లో పాల్గొన్న కలెక్టర్, ఎస్‌పి

ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి - కాకినాడ జగ్గంపేట రూరల్, గండేపల్లి

అభివృద్ధి, సంక్షేమానికి ఇతర రాష్ట్రాలకు ఎపి ఆదర్శంగా నిలుస్తోందని ఎంఎల్‌సి కర్రి పద్మశ్రీ పేర్కొన్నారు. కాకినాడ 30వ డివిజన్‌లో కుడా ఛైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, సుంకర శివప్రసన్న, పసుపులేటి వెంకటలక్ష్మి పథకాల బోర్డును ఆవిష్కరించారు. రాగిరెడ్డి బన్ని, పెద్ది రత్నాజీ, మానే కష్ణమోహన్ పాల్గొన్నారు. జగ్గంపేట మండలంలో జగనే ఎందుకు కావాలి కార్యక్రమం కరుటూరి వీర్రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ జ్యోతుల చంటిబాబు పథకాల అభివృద్ధి బోర్డ్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట ఉప సర్పంచ్ బండారు రాజా, ఒమ్మి రఘురాం పాల్గొన్నారు. గండేపల్లి మండలం పి.నాయకంపల్లిలో సర్పంచ్ మలిరెడ్డి అన్నపూర్ణ, మలిరెడ్డి పాపారావు ఆధ్వర్యంలో వై ఎపి నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట ఎంఎల్‌ఎ జ్యోతుల చంటిబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిఇ చలగళ్ల దొరబాబు, వైస్ ఎంపిపి కుంచే రాజా, అడబాల ఆంజనేయులు, తాళ్లూరి మధు కుమార్, ఉండవల్లి నారాయణమూర్తి, నిమ్మలపూడి శ్రీహరి, ఎంపిడిఒ వెంకట రామన్, మూర్తి, పోతుల శిరీష పాల్గొన్నారు.



గండేపల్లిలో బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంఎల్‌ఎ

నేరాలు ఘోరాలు

బైక్‌ను ఢీ కొన్న ఆటో

ప్రజాశక్తి - అంబాజీపేట

ప్రధాన రహదారిలో శుక్రవారం బైకుపై వెళుతున్న వ్యక్తిని ఆటో ఢీకొంది. ఈ సంఘటనలో వ్యక్తికి గాయాలయ్యాయి. పుల్లేటికుర్రు వాటర్ ప్లాంట్‌కు చెందిన ఆటో అంబాజీపేట నుంచి పుల్లేటికుర్రు వైపు వెళుతోంది. ప్రధాన మలుపు పుల్లేటికుర్రులో తాపీ పని ముగించుకుని కుసుమ చంద్రరావు తిరిగి కె.పెదపూడి ఇంటికి వెళుతుండగా ఎదురుగా ఆటో అతనిని ఢీ కొంది. ఈ ప్రమాదంలో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108కి సమాచారం అందించి చికిత్స కోసం అమలాపురం ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు.

అనుమానాస్పదంగా వ్యక్తి మృతి

ప్రజాశక్తి-పిఠాపురం

పట్టణంలోని స్థానిక జగ్గయ్య చెరువు సాయిబాబా గుడి సమీపంలో నివాసం ఉంటున్న ఎస్.లక్ష్మణరావు అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు పోలీసులు శుక్రవారం గుర్తించారు. స్థానికుల ఫిర్యాదు మేరకు పోలీసులు లక్ష్మణరావు నివాసానికి వెళ్లి పరిశీలించగా తీవ్ర రక్తస్రావంతో లక్ష్మణరావు మృతి చెందినట్లు గుర్తించారు. లక్ష్మణరావు గత నాలుగు రోజుల క్రితమే చనిపోయి ఉంటారని అనుమానిస్తున్నారు. లక్ష్మణరావు కాకినాడలోని ఒక పెట్రోల్ బంక్‌లో పని చేస్తున్నాడు. భార్య అశ్వినితో వివాదం కారణంగా వేరుగా ఉంటున్నాడు. లక్ష్మణరావుకు ఇద్దరు అమ్మాయిలు, అబ్బాయి ఉన్నారు. పిఠాపురం సిఐ శ్రీనివాస్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వివాహిత ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి -యు.కొత్తపల్లి

బావిలోకి దూకి వివాహిత ఆత్మహత్యా ప్రయత్నం చేసిన సంఘటన కొత్తపల్లి మండలం కుతుకుడుమిల్లిలో శుక్రవారం చోటు చేసుకుంది. కొత్తపల్లి ఎస్ఐ స్వామి నాయుడు తెలిపిన వివరాల ప్రకారం.. కుతుకుడుమిల్లిలో వెంకటలక్ష్మి భర్త కొండా బాబుతో కలిసి నివాసం ఉంటోంది. శుక్రవారం మధ్యాహ్నం వెంకటలక్ష్మి బావిలోకి దూకిన విషయం తెలియడంతో ఎస్ఐ స్వామి నాయుడు సంఘటన స్థలానికి సిబ్బందితో చేరుకుని నిచ్చెన సాయంతో ఆమెను బయటకు తీసి కాపాడారు. భార్యాభర్తలకు కౌన్సిలింగ్ ఇచ్చారు.

బైకు ఢీకొని ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

మండల కేంద్రమైన జగ్గంపేటలో రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలైన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. స్థానిక పోలీసులు తెలిపిన ప్రకారం శుక్రవారం ఉదయం నీలాద్రిరావు పేట నుంచి సైకిల్‌పై జగ్గంపేట వస్తుండగా మార్గం మధ్యలో స్థానిక అండర్ పాస్ బ్రిడ్జి వద్ద బైక్ ఢీకొని ఆ దారిలో వెళ్తున్న మహిళపై పడ్డారు. ఆ మహిళ తలకు రక్తపు గాయాలు కాగా సత్యనారాయణ ఎడమ మోకాలు వద్ద రక్తపు గాయాలయ్యాయి. సత్యనారాయణను 108 అంబులెన్స్‌లో జగ్గంపేట ప్రభుత్వ ఆసుపత్రికి, గాయాలతో ఉన్న మహిళను జగ్గంపేటలోని సాయి ఆస్పత్రికి తరలించారు.

సముద్రంలో మత్స్యకారుడు గల్లంతు

ప్రజాశక్తి-కాకినాడ

స్థానిక దుమ్ములపేటలో విషాదం నెలకొంది. ఫిషరీస్ ఎడి కరుణాకర్ రావు, సొసైటీ పెద్దలు దుర్గాప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం గత మంగళవారం గంగ వీరమణికి చెందిన ఫైబర్ బోటులో సుమారు 9 మంది వేటకు వెళ్లారు. గురువారం అంతా వేటాడి సాయంత్రం అందరూ బోట్‌లో విశ్రమించగా శుక్రవారం ఉదయం చూసేసరికి దూడ దుర్గాప్రసాద్ (27) కనిపించలేదన్నారు. రాత్రి సమయంలో కాలకృత్యాల నిమిత్తం లేచి కాలుజారి సముద్రంలో పడిపోయి ఉండవచ్చన్నారు. సెల్ ఫోను సిగ్నల్ అందని సుదూర ప్రాంతంలో ఉండడంతో బోటులో ఉన్న మిగతా ఎనిమిది మంది సిగ్నల్ ఉండే ప్రాంతానికి వచ్చి సమాచారం ఇచ్చారన్నారు. తీరం నుంచి బోట్స్‌లో మత్స్యకారులు వెళ్లి గాలిస్తున్నారన్నారు. దుర్గా ప్రసాద్‌కు భార్య ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నారన్నారు.

లోకేష్ పాదయాత్ర విజయవంతం

ప్రజాశక్తి - తాళ్లరేవు

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గత 214 రోజులుగా చేస్తున్న యువ గళం పాదయాత్ర ముమ్మిడివరం నియోజకవర్గంలో రికార్డు సృష్టించిందని టిడిపి క్లస్టర్ ఇన్‌ఛార్జ్ మోపూరి వెంకటేశ్వరరావు అన్నారు. కట్టా త్రిమూర్తులు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి మందాల గంగ సూర్యనారాయణ, పొన్నమండ రామలక్ష్మి, టేకుమూడి లక్ష్మణరావు, వాడ్రేవు వీరబాబు, ధూళిపూడి వెంకటరమణ, పిల్లి సత్తిబాబు, జక్కల ప్రసాద్ బాబు, నిమ్మకాయల మూర్తి, రోళ్ల చక్రవర్తి, గంజా సూరిబాబు, కుడిపూడి దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.



ఎన్నికైన వర్కర్స్ యూనియన్ కార్యవర్గం

తాపీ వర్కర్స్ అధ్యక్షునిగా శంకర్

ప్రజాశక్తి-ఏలేశ్వరం

స్థానిక వెంకటేశ్వర కల్యాణ మండపంలో శుక్రవారం నిర్వహించిన తాపీ పనివారల సంఘం ఎన్నికల్లో అధ్యక్షునిగా నందికొమ్ము గారి శంకర్ విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో అధ్యక్ష పదవికి నలుగురు పోటీ పడగా ఎక్కువ ఓట్లు సాధించిన శంకర్ విజయం సాధించినట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. ఉపాధ్యక్షునిగా దేవేడి చిన్న, కార్యదర్శిగా పలివెల శ్రీను, సహాయ కార్యదర్శిగా శిడగం శ్రీను, కోశాధికారిగా గెద్ద శ్రీను, గౌరవాధ్యక్షునిగా క్రోతు మనియ్య, పెమ్మాడ కొండబాబు, గుసిడి శివ, పతివాడ సత్యనారాయణ, యల్లాటెట్టి రాముడు ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో 600 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు శంకర్ మాట్లాడుతు భవననిర్మాణ కార్మికులకు ప్రభుత్వం నుంచి రావాల్సిన రాయితీలు, బీమా, కార్మిక కాలనీ, కమ్యూనిటీ నిర్మాణాలకు కలసికట్టుగా పోరాడుతామని అన్నారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.

యానాం వార్తలు



వైజ్ఞానిక ప్రదర్శనను పరిశీలిస్తున్న ఎంఎల్ఎ అశోక్, ఆర్ఎఒ మునిస్వామి

యానాంలో విద్యా వైజ్ఞానిక ప్రదర్శన

ప్రజాశక్తి - యానాం

స్థానిక రాజీవ్ గాంధీ గవర్నమెంట్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో శుక్రవారం యానాం విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యా వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ ప్రారంభించారు. చిరుధాన్యాలు, ఆహార భద్రత తదితర వైజ్ఞానిక అంశాలను విద్యార్థులు ప్రదర్శించారు. ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు ప్రదర్శించిన వివిధ అంశాలు అద్భుతంగా ఉన్నాయని భవిష్యత్తులో మంచి శాస్త్రవేత్తలుగా, పరిశోధకులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎఒ మునిస్వామి, విద్యాశాఖ అధికారి పంపన లక్ష్మణ ప్రవీణ్, ఎడిపిసి కమిడి ప్రభాకర్ రావు, సిబ షణ్ముగం, ఎస్ఏ కట్ట సుబ్బారావు పాల్గొన్నారు.

తుపాను జాగ్రత్తలపై అధికారుల సమీక్ష

ప్రజాశక్తి - యానాం

తుపాను నేపథ్యంలో అధికారులను ఆర్ఎఒ మునిస్వామి అప్రమత్తం చేశారు. ఆయన తన ఛాంబర్‌లో శుక్రవారం అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. తుపాను ప్రభావంపై పలు సూచనలు చేశారు. ప్రజలను అప్రమత్తం చేయాలని కోరారు. మత్స్యకారులు ఎవరూ వేటకు వెళ్లవద్దని సూచించారు.

ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి - యానాం

యానాం ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి నుండి యానాం ప్రధాన రహదారుల్లో ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కల్పిస్తూ ఆశ వర్కర్లు, నర్సులు ర్యాలీ చేపట్టారు. కొవ్వొత్తుల ర్యాలీని ఆర్ఎఒ మునిస్వామి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి డిడి బి.రవికాంత్, మున్సిపల్ కమిషనర్ ఆరుల్ ప్రగాశం, ఎఐ లంక కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

మూలపేటలో వికసిత్ సంకల్పయాత్ర

ప్రజాశక్తి -యు.కొత్తపల్లి

వికసిత్ భారత్ సంకల్పయాత్ర మూలపేట, కొత్త మూలపేటలో శుక్రవారం నిర్వహించారు. మండల స్థాయి అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ పి.వెంకటనారాయణ మాట్లాడుతూ. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమలు చేస్తున్న 17 సంక్షేమ పథకాలను ప్రజలందరికీ తెలియజేయాలనే దృఢ సంకల్పంతో జిల్లాలో మూడు వాహనాలను ఏర్పాటు చేశారని తెలిపారు. ప్రధానమంత్రి కల్యాణ అన్న యోజన, ప్రధానమంత్రి ఉజ్వల గ్యాస్ సరఫరా, ప్రధానమంత్రి జన్‌ధన్ ఖాతాలు, ప్రధానమంత్రి కిసాన్ యోజన, ఆయుష్మాన్ భారత్, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం, ప్రధానమంత్రి అటల్ పెన్షన్ యోజన పథకాల ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ విస్తరణాధికారి ఎంఎస్ భాస్కర్, వ్యవసాయ అధికారి జోగిరాజు, మూలపేట సర్పంచ్ కంబాల మౌనిక లక్ష్మణరావు, ఎంపిటిసి అడ్డపాప త్రిమూర్తులు, తదితరులు పాల్గొన్నారు.

దాళ్వా నారుమడిపై అవగాహన

ప్రజాశక్తి - పెద్దాపురం

దాళ్వా నారుమడిపై రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలని స్థానిక ఏరువాక కేంద్రం ఏడిగ్రోనమిస్ట్ డాక్టర్ చల్లా వెంకట నరసింహారావు తెలిపారు. 5 సెంట్ల నారుమడి దమ్ములో 2.2 కిలోల యూరియా, 6.25 కిలోల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్, 1.6 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ వెయ్యాలన్నారు. విత్తిన 10-15 రోజుల తర్వాత 2.2 కిలోల యూరియా వెయ్యాలన్నారు. తర్వాత 72 కిలోల నత్రజని మూడుసార్లు సమాన భాగాలుగా ఆఖరి దమ్ములో, దుబ్బు చేసే దశలో, అంకురం దశలో చేయాలన్నారు. జింక్ సల్ఫేటును భాస్వరం ఎరువులతో పురుగు మందులతో కలిపి వాడరాదన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న డిఎస్‌పి లతాకుమారి

చట్టాలపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

మహిళల రక్షణ చట్టాలపై నేటి యువతీ యువకులకు అవగాహన అవసరమని డిఎస్‌పి లతా కుమారి అన్నారు. స్థానిక ప్రగతి మహిళా డిగ్రీ కళాశాలలో ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో డిఎస్‌పి మాట్లాడారు. విద్యార్థులు తమను తాము ఎలా కాపాడుకోవాలి, ఆటోలు, బస్సుల్లో ఒంటరిగా ప్రయాణించేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. కొంతమంది ప్రజలు సైబర్ నేరాల బారిన పడి డబ్బు పోగొట్టుకుంటున్నారని తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా లావాదేవీలు నడిపే వారు, కొత్త వ్యక్తుల మాటలను నమ్మరాదని, తెలియని లింక్స్‌పై క్లిక్ చేయకూడదని వివరించారు. ప్రగతి విద్యాసంస్థల చైర్మన్ నూతలపాటి పూర్ణచంద్రరావు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ చైర్మన్ సీతాదేవి, నాగమణి, అనురాధ, ప్రగతి విద్యాసంస్థల డైరెక్టర్ ఎన్.హిమబిందు, ఎఒ సత్యనారాయణ, ప్రిన్సిపల్ జి.నరేష్ పాల్గొన్నారు.

పన్నులు సకాలంలో చెల్లించాలి

ప్రజాశక్తి-కాకినాడ

నగరపాలక సంస్థకు చెల్లించాల్సిన ఆస్తిపన్ను, కుళాయి పన్ను, ఖాళీస్థలాల, నీటి పన్నులను సకాలంలో చెల్లించాలని మున్సిపల్ కమిషనర్ సిహెచ్.నాగనరసింహారావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. స్థానిక స్మార్ట్‌సిటీ కార్యాలయంలో శుక్రవారం పన్ను వసూళ్లపై సంబంధిత అధికారులు, సిబ్బందితో ఆయన సమీక్షించారు. ఆర్థిక సంవత్సరం ముగింపు నేపథ్యంలో పన్ను చెల్లింపుదారులు సకాలంలో పన్నులు కట్టి సహకరించాలన్నారు. రోడ్లు, డ్రైన్లు వంటి మౌలిక సదుపాయాలతో పాటు మంచినీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ, పారిశుధ్యం సహా ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో సకాలంలో చెల్లించే పన్నులే ప్రధాన భూమిక వహిస్తాయన్నారు. నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా సచివాలయాలు వారీగా పన్నుల వసూళ్లకు స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని ఆయన సంబంధిత అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ కోన శ్రీనివాస్, చెక్కా రమణ, నిర్మలాకుమారి పాల్గొన్నారు. మెరుగైన పారిశుధ్య సేవల కోసం యూజర్ ఛార్జీలను సకాలంలో చెల్లించాలని కమిషనర్ నాగనరసింహారావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇంటింటికీ చెత్త సేకరణ కోసం ఏర్పాటు చేసిన హూపర్ టిప్పర్ వాహనాల నిర్వహణ కోసం ప్రతి నెలా రూ.55 లక్షలు ఖర్చు అవుతుందన్నారు. ఈ వ్యయాన్ని యూజర్ ఛార్జీల ద్వారానే భరించాల్సి ఉంటుందన్నారు.

వీరబాబు సేవలు మరువలేనివి

ప్రజాశక్తి - పెద్దాపురం

భవన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ అధ్యక్షుడు గడపా వీరబాబు సేవలు మరువలేనివని, ఆయన మరణం కార్మికులకు తీరని లోటని పలువురు ఘనంగా నివాళులర్పించారు. శుక్రవారం స్థానిక యాసలపు సూర్యారావు భవనంలో సిఐటియు మండల అధ్యక్షుడు డి.క్రాంతి కుమార్ అధ్యక్షతన జరిగిన సంతాప సభలో పలువురు మాట్లాడారు. భవన నిర్మాణ కార్మిక ఉద్యమ అభివద్ధికి వీరబాబు చేసిన సేవలు మరువలేనివన్నారు. ఈ సభా కార్యక్రమానికి ముందు వీరబాబు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ లర్పించారు. ఈ సభలో మాగాపు నాగు, వడ్డి సత్యనారాయణ, నీలపాల కృష్ణ, మునీశ్వరరావు, పోలిపర్తి భద్రరావు, సిరపరపు శ్రీనివాస్, ప్రజానాట్యమండలి కళాకారులు డి.సత్యనారాయణ, దారపురెడ్డి కృష్ణ, రొంగల వీర్రాజు, మహాపాతిన రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పిడిపి 500 వీరబాబు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

5వ రోజుకు రిలే నిరాహార దీక్ష

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

గుర్రప్పాలెం సీలింగ్ భూములను, ఎంఎల్ఎ అనుచరులకు కట్టబెట్టే కుట్రలకు నిరసనగా చేపట్టిన రిలే దీక్షలు శుక్రవారం 5వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా ఎపిఆర్‌సిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ జగ్గంపేట తహశీల్దార్ గుర్రంపాలెం సీలింగ్ భూమి సమస్యపై మొండి వైఖరితో వ్యవహరిస్తున్నారన్నారు. ఆర్‌డిఒ కూడా నిరాహార దీక్షను కనీసం కన్నెత్తి చూడలేదన్నారు. ఐదు రోజులుగా కార్యాలయం వద్ద నిరాహారదీక్ష చేస్తుంటే కనీసం పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఏకపక్షంగా ఎంఎల్ఎ అనుచరులకు కొమ్ముకాస్తున్న తహశీల్దారును, సహకరిస్తున్న గుర్రపాలెం విఆర్‌ఒను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

పాదయాత్రకు తరలిన టిడిపి శ్రేణులు

ప్రజాశక్తి-శంఖవరం

నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర కాకినాడ జిల్లా కేంద్రం చేరుకోవడంతో ప్రత్తిపాడు నియోజకవర్గం నుంచి పార్టీ ఇన్‌ఛార్జి వరుపుల సత్యప్రభ రాజా ఆధ్వర్యంలో భారీగా పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. లోకేష్‌ను సత్యప్రభ మర్యాదపూర్వకంగా కలిసి యువగళం యాత్రకు సంఘీభావం తెలిపారు. లోకేష్‌ను కలిసిన వారిలో టిడిపి సీనియర్ నేతలు పర్వత సురేష్, వెన్నా శివ, బద్ది రామారావు, యాళ్ల జగదీష్, అంబటి రాంబాబు, ఓలేటి లక్ష్మీనారాయణ, సర్నం గోవిందు, బద్ది రమణ, కేళంగి జనార్ధన్, ములికి వెంకన్న, రౌతు శ్రీను, బొర్రా వాసు, దాసరి నరేష్ పాల్గొన్నారు.

4న ఘంటసాల గానావధానం

ప్రజాశక్తి-కాకినాడ

ఈ నెల 4న కాకినాడలోని సూర్య కళామందిరంలో ఆదిలీలా ఫౌండేషన్, సరస్వతీ గానసభ ఆధ్వర్యాన ఘంటసాల గానావధానం నిర్వహిస్తున్నట్టు ఆది లీలా ఫౌండేషన్ కార్యదర్శి డాక్టర్ ఎస్.రహమతుల్లా తెలిపారు. అమర గాయకుడు ఘంటసాల, నట దిగ్గజాలు ఎన్‌టిఆర్, ఎఎన్ఆర్, కాంతారావుల శతజయంతోత్సవం సందర్భంగా ఘంటసాల గానావదానం నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఔత్సాహిక గాయకులు తమ పేర్లను 9866970816, 9312200898 నెంబర్లకు చేసి నమోదు చేయాలని సూచించారు.

నారా లోకేష్ వ్యాఖ్యలు నిరాధారం

ప్రజాశక్తి - తాళ్లరేవు

తక్కువ ధరకు రైతుల వద్ద నుంచి భూమి కొనుగోలు చేసి ఎంఎల్ఎ పొన్నాడ సతీష్ ప్రభుత్వానికి ఎక్కువ ధరకు విక్రయించారని నారా లోకేష్ చేసిన వ్యాఖ్యలను చొల్లంగికి చెందిన రైతులు ఖండించారు. శుక్రవారం చొల్లంగి ఆంజనేయస్వామి దేవాలయం వద్ద బూరెల వెంకటరామా అధ్యక్షతన జరిగిన సమావేశంలో శాఖ గోవిందరాజు, కనకాల సిద్దేశ్వరావు, రాపర్తి సత్యనారాయణ, గగ్గే లక్ష్మీనారాయణ మీడియాతో మాట్లాడారు. చొల్లంగిలో ఎకరం రూ.15 లక్షలు విలువ చేసే భూమిని దాదాపు రూ.50 లక్షలకు అమ్మేశారని లోకేష్ అనడం తగదన్నారు. చొల్లంగిలో భూమి పలుచోట్ల రూ.1 కోటి వరకూ పలుకుతోందన్నారు. లోకేష్ చేసిన వ్యాఖ్యలు నిరాధారమైనవన్నారు. తమ వద్ద నుంచి ప్రభుత్వం ప్రతి ఎకరాకూ రూ.61 లక్షలు చెల్లించి భూమి కొనుగోలు చేసిందని తెలిపారు. మత్స్యకార నాయకులు మైలు హరిబాబు మాట్లాడుతూ ఒఎన్‌జిసి పరిహారం నాలుగు దఫాలుగా ప్రతి ఆక్వాటిక్ నేరుగా జమ చేశారన్నారు. ఈ సమావేశంలో రైతులు పులపకూర గోవింద, కొండ, వరద శ్రీనివాస్, కొంకి అంతలక్ష్మి, బొద్దు అప్పారావు, బి.నాగభూషణం, వరిపల్లి శివాజీ గణేష్, మాన శ్రీనివాస్, వార సూర్యకుమారి, మేడిశెట్టి నూకరాజు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రైతులు

ఓటు హక్కు వినియోగంపై అవగాహన

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పలు చోట్ల ఏర్పాటు చేసిన ఓటు హక్కు వినియోగంపై అవగాహన సదస్సులు నిర్వహిస్తామని తహశీల్దారు బి.శ్రీదేవి అన్నారు. శుక్రవారం స్థానిక తహశీల్దారు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఇవిఎం అవగాహన కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. రానున్న 2024 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఇవిఎం) వినియోగంపై ఓటర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పాస్‌పోర్టు పోయినది

తూర్పుగోదావరి జిల్లా, పెరవలి మండలం, ముక్కామల గ్రామం, డోర్ నెం. 7-66 కు చెందిన రొంప వెంకటలక్ష్మి, C/o. బంగారయ్య అను నా యొక్క పాస్‌పోర్టు పోయినది. ది. 21-06-2020వ తేదీన పాస్‌పోర్టు చేయించి తిరిగి పెరవలి ఇంటికి వస్తుండగా మార్గ మధ్యలో పడిపోయినది. పాస్‌పోర్టు నెం. **X0709845.** దొరికినవారు ఈక్రింది అడ్రసుకు తెలియజేయగలరు.

రొంప వెంకటలక్ష్మి
C/o. బంగారయ్య, డోర్ నెం. 7-66
ఎస్.సి. ఏరియా, ముక్కామల,
పెరవలి మండలం, తూర్పుగోదావరి జిల్లా
సెల్: 9885845640

పాస్‌పోర్టు పడిపోయినది

పెద్దాపురం మండలం, చంద్రమాంపల్లి గ్రామానికి చెందిన నూకలమంతి విష్ణు, S/o. రాంబాబు తెలియజేయునది ఏమనగా, నేను ది. 27-11-2023న నా పాస్‌పోర్టు నెంబరు **P3850799** ను తీసుకుని జిరాక్స్ నిమిత్తం చంద్రమాంపల్లి నుండి పెద్దాపురం మెయిన్‌రోడ్డులో వెళుతుండగా పడిపోయినది. దొరికినవారు ఈక్రింది అడ్రసుకు అందజేయవలసిందిగా కోరుతున్నాను.

ఇట్లు
నూకలమంతి విష్ణు
S/o. రాంబాబు
చంద్రమాంపల్లి, పెద్దాపురం మండలం
సెల్: 6303993529

రైతాంగం అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - తాళ్లరేవు

బంగాళాఖాతంలో ఏర్పడిన మిచాంగ్ తుపాను ముంచుకొస్తుండంతో రైతాంగం ఆందోళన చెందుతున్నారు. తుపాను పట్ల రైతాంగం అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయ అధికారి ప్రశాంతి తెలిపారు. నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయువ్య దిశగా కదులుతూ కదులుతూ ఈ నెల 2న తీవ్ర అల్పపీడనంగా మారుతుందన్నారు. 3న అది వాయువ్య దిశగా కదిలి మరింత బలపడి తుపానుగా మారి దక్షిణ ఆంధ్రప్రదేశ్, ఉత్తర తమిళనాడు తీరాల వెంబడి పయనిస్తోందన్నారు. 4వ తేదీ సాయంత్రం చెన్నై , మచిలీపట్నం మధ్య తీరం దాటే అవకాశం ఉందన్నారు.

మహారాజశ్రీ పిఠాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.P. No. 10/2023

Between:
Gollapalli Nandeswarudu ...*Petitioner*
AND
Kesireddy Manikyam and Others ...*Respondents*

Respondents Address:
R-17: Kommari Satyanarayana, S/o. Surya Prakash, age 30 years, Cultivation, D.No. 8-86, Durgada Village, Gollaprolu Mandal, Kakinada District.
R-18: Rambothu Sambamurthy, S/o. Siva Sankar, age 35 years, Private Job, Spinning Company, Ravikampadu, Thondangi Mandal, Kakinada District.
R-19: Yandamuri Murthy, S/o. Suribabu, age 30 years, Private Job, Sivaram Company, Ravikampad, Thondangi Mandal, Kakinada District.

పై నెంబరు పిటీషన్‌లో 17 నుండి 19 వరకు రెస్పాండెంట్లకు నోటీసులు పోస్టు ద్వారా ఎన్ని పర్యాయములు పంపించినప్పటికీ ఉద్దేశ్యపూర్వకముగా తీసుకొనకుండా నిరాకరించుచున్నారు. కావున కోర్టు వారి అనుమతితో ఈ ప్రకటన ద్వారా తెలియచేయునది ఏమనగా, సదరు 17 నుండి 19 రెస్పాండెంట్లు **ది. 6-12-2023వ తేదీన ఉదయం గం|| 10.30 ని||లకు** పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, అడ్వకేట్ గారి ద్వారా గాని హాజరై ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని ఎడల 17 నుండి 19 రెస్పాండెంట్లు పరోక్షమున ఈ పిటీషన్ తీర్మానించబడును.

పిల్లా రాజు, అడ్వకేట్
పిఠాపురం, కాకినాడ జిల్లా
సెల్: 9866857216

ప్రకటన
మహారాజశ్రీ పిఠాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. 25/2023
O.S. 106/2018

బిట్వీన్:
సురెడ్డి కొండబాబు ...*D.H.R*
అండ్
1. కాండేపల్లి నాగేశ్వర్రావు, తండ్రి: కొండయ్య, 59 సం||లు, ఎన్.ఎన్.పట్నం, రౌతులపూడి మండలం, TUNI JCJ.
2. కాండేపల్లి లక్ష్మణ్, తండ్రి: నాగేశ్వరరావు, 34 సం||లు, ఎన్.ఎన్.పట్నం, రౌతులపూడి మండలం, TUNI JCJ. ...*J.D.R's*

పై నెంబర్ అమలు గ్రంథములో దావా ఆస్తి వేలం నిమిత్తం డిక్రీ హోల్డర్ పిటీషన్ దాఖలు చేసినందున పై నెంబ్ పిటిషన్‌లో మీరు నోటీసు అందుకోనందున శ్రీ కోర్టు వారు పేపర్ ద్వారా నోటీసు ఆర్డర్ వేసినారు. కావున మీ అభ్యంతరములు **ది. 18-12-2023వ తేదీ ఉదయం 10.30 ని||లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై తెలియచేయవలెను. లేని యెడల మీకు వ్యతిరేకముగా తీర్పు చెప్పబడును.

బత్తిన లక్ష్మణదొర
అడ్వకేట్, పిఠాపురం

ప్రకటన
మహారాజశ్రీ పిఠాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
H.M.O.P. No. 130/2023

బిట్వీన్:
బడిగట్ల దేవీ రోహిణి ...*Petitioner*
మరియు
బడిగట్ల సత్తిబాబు, S/o. సత్యనారాయణ, వయస్సు 32 సం||లు, హిందు, డ్రైవర్, మాధవపురం, పిఠాపురం మండలం, కాకినాడ జిల్లా. . ..*Respondent*

పై నంబరు HMOP లో శ్రీ కోర్టు వారి యొక్క ఆర్డరు ప్రకారం ప్రతివాదికి ఎన్నిమార్లు సమన్లు జారీ చేసినను బుద్ధిపూర్వకముగా తీసుకొనుటకు నిరాకరించినారు. కావున పై కోర్టు వారు జారీ చేసిన ఆర్డరు ప్రకారం ప్రతివాదికి తెలియజేయునది ఏమనగా, పై నంబరు HMOP లో మీ హాజరు నిమిత్తం **వాయిదా తేది. 5-12-2023న ఉదయం 10.30లకు** హాజరు అయి ఏమైనా ఆక్షేపణలు ఉన్నచో తెలియజేసుకోవలెను. లేని యెడల శ్రీ కోర్టు వారు మీ పరోక్షమున తదుపరి చర్యలు తీసుకోవడం జరుగును అని రూఢీగా నమ్మవలెను. కావున తెలియజేయడం అయినది.

వాయిదా తేది: 05-12-2023

పిఠాపురం **అల్లాడ గీత,** అడ్వకేట్
01-12-23 పిఠాపురం, సెల్: 9966416271

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, పిఠాపురం
I.P. No. 8/2023

Between:
గంటా వెంకటరమణ **-పిటీషనర్**
AND
సూరిసెట్టి ప్రవీణ్‌కుమార్ & అదర్స్ **-రెసాండెంట్స్**

R-16: గంటా వెంకటరమణ
R-17: మెరికూరి లింగం
R-20: కటారి రామకృష్ణ
R-22: వేగి నాని
R-28: పాలపు శ్రీను, ప్రొప్రయిటర్ ఆఫ్ మణిమాల బాంగిల్స్.

పై నెంబరులో పిటీషనర్ గంటా వెంకటరమణ పిఠాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో I.P. పిటీషన్ దాఖలు చేసినందున సదరు విషయంలో ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరం గాని, ఆక్షేపణ గాని ఉన్న యెడల **ది. 5-12-2023వ తేదీ ఉదయం 10.30 ని||లకు** పై కోర్టు వారి ఎదుట హాజరు అయి మీ అభ్యంతములు తెలియజేయవలసిందిగా కోరుచున్నాము. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

ఎం.యల్.సరస్వతి, అడ్వకేట్
పెద్దాపురం, సెల్:9989614488

CHANGE OF NAME

I, KARIBANDI VENKATA JAGADEESWARA RAO, S/o VENKATA NARAYANA RAO, Aged 46 Years, Resident at Door No.2-20-13, Nidadavole Town and Mandal, East Godavari District, A.P. That in the **Pass Port bears (MO157144)** My name wrongly mentioned on Passport **KARIBANDI VENKATA JAGADESWARA RAO** insted correct name was **KARIBANDI VENKATA JAGADEESWARA RAO, and My Aadhar No.4060 6505 7582.** Therefore, I request the Passport concerned authorities be pleased to consider my name corrected name **KARIBANDI VENKATA JAGADEESWARA RAO.**

ప్రకటన
మహారాజ శ్రీ 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కొవ్వూరు వారి కోర్టులో
IA. No.1038/2023
O.S. No.131/2021

Between :
శ్రీమతి మచ్చా విజయలక్ష్మి -పిటిషనర్/వాది
Vs
1) శ్రీమతి అత్తిలి అన్నపూర్ణ
2) కుమారి అత్తిలి సుభాషిణి-రెస్పాండెంట్స్/ప్రతివాదులు

పై నెంబరు గ్రంథములో వాదిగారు దావా షెడ్యూల్ స్థలము కొరకై Specific Performance దావా వేసియున్నారు. అందులో భాగంగా 2వ రెస్పాండెంటు/2వ ప్రతివాదిని కోర్టు ద్వారా మరియు పోస్టు ద్వారా సమన్లు ఎన్నిసార్లు పంపించినప్పటికీ అందుకుని యుండలేదు. కాబట్టి ది.27/11/2023వ తేదీ శ్రీ కోర్టు వారి ఆదేశానుసారం ఈ పేపరు ప్రకటన ద్వారా సమన్లు పంపించడమైనది. కాబట్టి 2వ రెస్పాండెంట్/2వ ప్రతివాది అయిన మీరు **ది.08/12/2023వ** తేదీన స్వయముగాగానీ, ప్లీడరు గారి ద్వారా గాని శ్రీకోర్టు వారి ఎదుట **ఉదయం 10.30 ని||లకు** హాజరై మీ అభ్యంతరములు తెలియజేసుకోవలెను. లేనియెడల ఈ దావా మీ పరోక్షమున తీర్మానించబడునని శ్రీకోర్టు వారి ఆదేశానుసారం ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

చిత్తగించవలెను
యస్.వి.వి. సూర్యనారాయణ, B.Sc.,B.L.,
అడ్వకేట్, కొవ్వూరు & నిడదవోలు,
సెల్ : 94409 33563, 87905 27745

మహారాజశ్రీ కాకినాడ 3వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
A.S. 212/2014
I.A. No. 389/2023
I.A. No. 390/2023

పిటీషనరు/ *Appellant:*
Pentapati Satyanarayana
AND
రెస్పాండెంట్లు:
Nunna Pattenna (died) and Others
R-8: Nunna Sri Lakshmi, D/o. Nunna Pattenna, G2, R/o. Door No. 10-3-33, Nunna Rivera Apartments, Meduri vari Street, Ramaraopeta, Kakinada.

పై నెంబరు అప్పీలులో 1వ రెస్పాండెంటు నున్న పట్టెన్న గారు చనిపోయినందున మిమ్ములను వారసులుగా చేర్పించమని మరియు LR పిటిషను దాఖలు చేయడంలో అయిన Abatment Setaside చేయించమని కోరుచూ పై పిటీషన్లు దాఖలు చేసి వున్నారు. సదరు పిటీషన్లలో మీ హాజరు నిమిత్తం **ది. 06-12-2023 వాయిదా అయి వున్నది.** మీకు ఆక్షేపణలు వున్న ఎడల ఆరోజు **ఉదయం 10.30 ని||లకు** పై కోర్టులో హాజరు అయి తెలియపర్చుకోవలెను. లేని ఎడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించడమగును.

పి.రామకృష్ణ
ఎం.సత్యనారాయణ
కాకినాడ **ఎం.చైతన్యకుమార్**
01-12-23 అడ్వకేట్స్, కాకినాడ

మహారాజశ్రీ 7వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
I.A. No. 28/2021
O.S. No. 32/2021

Between:
Komarthi Suryanarayana ...*Petitioner / Plaintiff*
AND
Mortha Naga Mani and Others ...*Respondents/ Defendants*
R-2: Mortha Latha, D/o. late Moshe, Hindu, aged about 30 years, D.No. 19-2-1/179, Vambe Apartment, C/19, Opposite Church, Ademmadibba, Rajamahendravaram, East Godavari District, RJCJ.

పై నెంబరు పిటిషన్‌లో 2వ రెస్పాండెంటు/ ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 11-12-2023 సం||రం తేదీ ఉదయం 10.30 ని||లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

రాజమండ్రి **కె.జగదీష్‌కుమార్**
30-11-2023 అడ్వకేట్, రాజమండ్రి

మహారాజశ్రీ 7వ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
O.S. No. 388/2022

Between:
Manda Surya Kumari ...*Plaintiff*
AND
D-1: Kalluri Yashpal Reddy, S/o. Sesha Reddy, Hindu, aged 50 years, Business, R/o. D.No. 47-2-9, Chitturi Residency, Y.Junction, Gandhipuram, Rajamahendravaram, E.G.District.
D-2: Malluvalasa Eswara Rao, S/o. Satyanarayana, Hindu, Business, aged 52 years, Plot No. 112, LIG 17, Chitrapuri Colony, Jagiry Village, Munikonda, Puppalaguda, Hyderabad, Telangana State.
D-3: Gopisetty Veera Venkata Ramesh, S/o. Nageswara Rao, Hindu, Business, aged 55 years, D.No. 13-1484/1, B.C. Colony, Balaji Nagar, Arilova, Visakhapatnam, Visakhapatnam District. ...*1, 2, 3 Defendants*

పై నెంబరు దావాలో 1, 2, 3 ప్రతివాదులు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 14-12-2023 సం||రం తేదీ ఉదయం 10.30 ని||లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

జి.ఎస్.ఎస్.మురళీమోహన్
రాజమండ్రి **జి.వి.రామలక్ష్మి**
01-12-2023 అడ్వకేట్, రాజమండ్రి